RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 282 బుధవారం, నవంబర్ 04, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

తుమ్మిడిహట్టి బ్యారేజ్‌పై సీఎం రేవంత్ సమీక్ష..

ముంపు భూములకు పరిహారంపై స్పష్టత

తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు



హైదరాబాద్: తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం.. ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.గతంలో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాలు, ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని కీలక పత్రాలను ఆ రాష్ట్ర అధికారులకు అందజేయాలని రేవంత్ స్పష్టం చేశారు. అలాగే, ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. పరిహారం చెల్లింపుల కోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో అందుబాటులో ఉంచు తామని రేవంత్ స్పష్టం చేశారు. ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సర్వే నిర్వహించినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రి యకు అవసరమైన సహకారం అందించాలని, ఆజ్ఞాపించారు.

"24 గంటలు గడిచిపోయాయి మోడీ జీ"-!

ఇప్పటికైనా రండి రాహుల్ సవాల్..!



విదేశీ శక్తుల సాయంతో దేశాన్ని ముక్కలు చేసేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని మోడీ చేసిన ఆరోపణలపై చర్చకు రావాలంటూ విపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. అయితే ప్రధాని మోడీ మాత్రం 24 గంటలైనా స్పందించక పోవ డంపై రాహుల్ మరో ట్వీట్ చేశారు. ఇందులో మోదీ జీ, 24 గంటలు గడిచిపోయాయి, ప్రతిపక్షం దేశద్రోహి అని మీరు చేసిన వ్యాఖ్యలపై చర్చకు ఏదైనా వేదికను, స్థలాన్ని ఎంచుకోవాలని, తనతో చర్చకు రావాలని రాహుల్ మరోసారి కోరారు. అసలు దేశద్రోహి ఎవరు? విదేశీ శక్తులతో ఎవరికి సంబంధాలు ఉన్నాయి? ఆ సంబంధాలు ఎలాంటివి? అని ప్రశ్నించారు. ఆలస్యం చేయకండి, త్వరగా రండి, భయ పడకండి అంటూ మోదీకి చురకలు అంటించారు.మనం ఇద్దరం అక్కడ ఉంటాం, మీడియా ఉంటుంది, దేశ యువత ఉంటుంది. ఒక టేబుల్ ఉంటుంది, ఒక వైపు మీరు కూర్చుంటారు, మరో వైపు నేను కూర్చుంటాను. మీరు ఎవరిని న్యాయనిర్ణేతగా నియమించా లనుకుంటున్నారో, వారిని తీసుకురండి. కావాలంటే మోహన్ భగవత్ జీని ఆ కుర్చీలో కూర్చోబెట్టండి, రండి, మనం చర్చిద్దామంటూ రాహుల్ ప్రధాని మోడీకి తెలిపారు. ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక నిర్మాణం, అమెరికాతో ఒప్పందం ఎలా జరిగింది, ఎందుకు జరిగింది, ఇంత వేగంగా ఎందుకు జరిగింది, మీరు ఒక్కరే ఎందుకు నిర్ణయం తీసుకున్నారు, క్యాబినెట్‌కు ఎందుకు చెప్పలేదు, ఎవ్ స్టీన్ వ్యవహారం, ఇలాంటి అనేక అంశాలపై బహిరంగంగా చర్చిద్దామన్నారు.

కేసీఆర్ హయాంలో

తెలంగాణ సొత్తును కొల్లగొట్టారు..

మంత్రి పొంగులేటి ధ్వజం



ఖమ్మం జిల్లా, నవంబరు 3 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొమ్మిదిన్నరేళు తెలంగాణను ఏలి పేదోళ్ల కష్టాలను పట్టించుకో లేదని ధ్వజమెత్తారు. వారి స్వార్థానికి, స్వలాభానికి రాష్ట్ర సొత్తును ఆ దొరలు కొల్లగొట్టి, ప్రజలను పేదవాళ్లుగా చేశారని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ తెల్దారుపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు.పొర్లు దండాలు పెట్టుకుంటూ ప్రతిపక్షాల నేతలు తమ ప్రభుత్వం గురించి విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో రైతులు వరి సాగు వేస్తే ఉరే అన్నారని.. తమ ప్రభుత్వం అన్నదాతలు పండించిన పంటకు బోనస్ ఇచ్చి ఆదుకుందని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదింటికి సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తోందని వెల్లడించారు. తమ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ఇప్పటికే 74 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. మళ్లీ మరిన్ని ఉద్యోగాలను కల్పిస్తామని భరోసా కల్పించారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు తెలంగాణ సర్కారు అండ..

ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు



హైదరాబాద్: మహిళా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడులు, మార్కెట్ అవకా శాలు, విధాన పరమైన సహకా రం అందించేందుకు తెలం గాణ ప్రభుత్వం మ హిళా పారిశ్రా మికవేత్తల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేసింది. డిసెంబరు 7 నుంచి 9 వర కు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మహిళా పారిశ్రామిక రంగంపై ప్రత్యేక శ్వేతపత్రాన్ని సమిట్‌లో విడు దల చేయనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం చడంతో పాటు వారి వ్యాపారాల విస్తరణకు పెట్టుబడులు, మార్కెట్ అవకాశాలు, విధానప రమైన సహ కారం అందించడమే లక్ష్యంగా తెలం గాణ ప్రభు త్వం కీలక ముందడుగు వేసింది. మ హిళా పారిశ్రామికవేత్తల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్, మ హిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి ంచా రు. సోమవారం సచివాలయంలో నిర్వహి ంచిన కౌన్సిల్ సమావేశంలో ఆమె మా ట్లా డు తూ.. మహిళలు పారిశ్రామిక రంగంలో తెలిపారు.

దేశంలోనే రిచెస్ట్ రాజ్యసభ ఎంపీ తెలంగాణ నుంచే..

టాప్-3లో ఇద్దరు..

ఇండియాలో అత్యంత శ్రీమంతులైన రాజ్యసభ ఎంపీల జాబితాలో తెలంగాణ రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్(ఏడీఆర్), నేషనల్ ఎలక్షన్ వాచ్ సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక ప్రకారం.. దేశంలోని టాప్-3 అత్యంత ధనిక రాజ్యసభ ఎంపీలలో ఇద్దరు తెలంగాణకు చెందినవారే కావడం గమనార్హం.

బీఆర్ఎస్ ఎంపీ బండి పార్థసారథి రెడ్డి రూ.5,300 కోట్ల ఆస్తులతో దేశంలోనే అత్యంత ధనిక రాజ్యసభ ఎంపీగా మొదటిస్థానంలో నిలిచారు. పంజాబ్‌కు చెందిన బీజేపీ ఎంపీ రాజిందర్ గుప్తా(రూ.5,053 కోట్లు) రెండో స్థానంలో ఉండగా.. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వి రూ.2,558 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో ఉన్నారు. ఈ ఇద్దరు ఎంపీల ఆస్తులే తెలంగాణ ఉండటం విశేషం. తెలంగాణలోని ఏడుగురు రాజ్యసభ ఎంపీల మొత్తం ఆస్తుల విలువ రూ.8,310 కోట్లుగా నమోదై, దేశంలోనే అత్యధిక ఆస్తులు కలిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. తెలంగాణ ఎంపీల ఆస్తుల ర్యాంకింగ్స్‌లిబండి పార్థసారథి రెడ్డి(బీఆర్ఎస్): రూ.5,300 కోట్లు(చరాస్తులు: రూ.5,215 కోట్లు, స్థిరాస్తులు: రూ.84 కోట్లు)-ర్యాంక్-1లిఅభిషేక్ మను సింఘ్వి(కాంగ్రెస్): రూ.2,558 కోట్లు(చరాస్తులు: రూ. 2,104 కోట్లు, స్థిరాస్తులు: రూ.453 కోట్లు, వార్షికా దాయం: రూ.374 కోట్లు)- ర్యాంక్ 3లిరేణుకా చౌదరి (కాంగ్రెస్): రూ.178 కోట్లు -ర్యాంక్ 23లిదివికొండ దామోదర్ రావు(బీఆర్ఎస్): రూ.124 కోట్లు- ర్యాంక్ 28



రాజ్యసభ సభ్యుల మొత్తం ఆస్తుల్లో దాదాపు 95 శాతంగా

రాహుల్ జుగుప్సాకరమైన వ్యక్తి..

విదేశీ సాయం వ్యాఖ్యలపై బీజేపీ మండిపాటు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. విదేశీ సాయంతోనే ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలో కొనసాగుతున్నారని రాహుల్ ఎక్స్‌లో ఆరోపించిన విషయం తెలిసిందే. బీజేపీ ఆర్థిక వ్యవస్థను విదేశీయులే నియంత్రిస్తున్నారని ఆయన ట్వీట్ చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీ ఒక అసహ్యకరమైన, జుగుప్సాకరమైన వ్యక్తి అని ఆయన విమర్శించారు. రాహుల్ నిరాధార, పేలవ ఆరోపణలు చేసి చివరకు నవ్వులపాలవుతారని, అది ఆయనకు అలవాటేనని కేశవన్ ట్వీట్ చేశారు. వాస్తవానికి 2023 మార్చిలో యూకేలో భారత ప్రజాస్వామ్యం గురించి రాహుల్ దిగజారి మాట్లాడారని విమర్శించారు. దేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం కోరింది రాహులేనని మండిపడ్డారు.నాడు రాహుల్ మాట్లాడిన వీడియోను ఆయన షేర్ చేశారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఫోరం ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ద ఏషియా పసిఫిక్‌తో సంబంధాలు ఉన్నాయని, అంతేకాకుండా జార్జ్ సోరోస్ ఫౌండేషన్ నుంచి కాంగ్రెస్‌కు నిధులు కూడా అందాయని ఆయన ఆరోపించారు.

డొనాల్డ్ ట్రంప్‌కు బిగ్ ట్రబుల్..

అమెరికాలో బ్లూ వేవ్!



అమెరికా: అగ్రరాజ్యం అమెరికాలో మధ్యంతర ఎన్నికల పోరు తీవ్ర రూపం దాల్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండేళ్ల పాలనకు, ఆయన తీసుకున్న వివాదాస్పద నిర్ణ యాలకు ఈ ఎన్నికలు ఓ రకంగా ప్రజా తీ ర్పుగా మారాయి. యూఎస్ కాంగ్రెస్‌లోని ఎ గువ సభ 'సెనెట్', దిగువ సభ 'హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్'(ప్రతినిధుల సభ)పై పార్టీ ఆధిపత్యం సాధిస్తుందనేది రాబోయే రెండేళ్ల అమెరికా రాజకీయ దిశను, క్యాపిటల్ హిల్ పర్యవేక్షణను నిర్దేశించనుంది.ప్రస్తుతం అమెరికన్లను వేధిస్తున్న తీవ్ర ద్రవ్యోల్బణం, పెరిగిన హెల్త్‌కేర్, నిత్యా వసరాలు, ఇంధన ధరలు డొనాల్డ్ ట్రంప్ సర్కారుకు పెద్ద తలనొప్పిగా మారాయి. వీటితో పాటు ఫిబ్రవరిలో ప్రారంభమైన ఇరాన్ యుద్ధం ప్రజల్లో మరింత అసంతృప్తిని పెంచింది. ఎన్నికల సర్వేల ప్రకారం డొనాల్డ్ ట్రంప్ 'జాబ్ అప్రూవల్ రేటింగ్' కేవలం 39 శాతానికి పడిపోగా.. దాదాపు 61 శాతం మంది ప్రజలు ఆయన పనితీరుపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితి రిపబ్లికన్ పార్టీకి రెండు సభల్లోనూ ఆధిక్యాన్ని కోల్పోయే ప్రమాదాన్ని తెచ్చి పెట్టింది.మరోవైపు ప్రతిపక్ష డెమోక్రాట్లకు అనుకూలంగా బ్లూ వేవ్ వీస్తోందని పేర్కొంటున్నాయి.

జగన్ కోటను కూల్చిన టీడీపీ..!

ప్రతీకారం తీర్చుకున్న చంద్రబాబు..!





అమరావతి: ఏపీలో తాజాగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత ఉత్కంఠ రేపిన పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. విపక్ష వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ సొంత నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికలు కావడంతో కూటమికీ ఇవి ప్రతిష్టాత్మకంగా మారాయి. దీంతో ముందు నుంచే పక్కాగా ప్లాన్ చేసిన టీడీపీ ఎక్కడా వైసీపీకి అవకాశం ఇవ్వకుండా పులి వెందులను తమ ఖాతాలో వేసేసుకుంది. ఇవాళ ఓట్ల లెక్కింపు తర్వాత పులివెందుల మున్సిపల్ చైర్ పర్సన్ సీటుతో పాటు వార్డుల్నీ ఏకపక్షంగా టీడీపీ కైవసం చేసుకుంది.పులివెందుల మున్సిపాలిటీలోని 40 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. ఇందులో 20 వార్డుల్ని ముందుగానే టీడీపీ ఏకగ్రీవం చేసేసు కుంది. ఇక మిగిలిన 20 వార్డులతో పాటు పులివెందుల మున్సిపల్ చైర్ పర్సన్ పదవికీ ఎన్నికలు జరిగాయి. దీంతో పోలింగ్ రోజు స్థానిక ఎమ్మెల్యే వైఎస్ జగన్, స్థానిక ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సహా వైసీపీ నేతలంతా అక్కడే పాగా వేశారు. అయినా పోలీసుల సహకారంతో వైసీపీ ఏజెంట్లను బూత్ లలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్న టీడీపీ.. ఎన్నికల్ని ఏకపక్షంగా మార్చుకుంది.దీంతో ఇవాళ నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో టీడీపీ మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి గీతా కుమారి తన ప్రత్యర్థి అయిన వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీలపై ఏకంగా 13, 875 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఏకగ్రీవం అయిన వార్డులతో కలిపి టీడీపీ 34 వార్డుల్ని గెల్చుకుంది. బీజేపీ రెండు వార్డుల్ని దక్కించుకుంది. జనసేన ఒక వార్డులో గెలుపొందింది. వైఎస్సార్సీపీ కేవలం 3 వార్డులకే పరిమితమైంది. దీంతో టీడీపీ పులివెందుల మున్సి పాలిటీతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని చేజిక్కిం చుకు న్నట్లయింది. ఈ గెలుపుతో గతంలో వైసీపీ హయాంలో పట్టుబట్టి చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పం మున్సిపాలిటీని జగన్ దక్కించుకున్న తరహాలోనే చంద్రబాబు ఇప్పుడు పులివెం దులను గెల్చుకున్నారు. తద్వారా జగన్ పైప్రతీకారం తీర్చుకున్నట్లయింది.

బొంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలు

- దోమ మండల ఎంపీడీఓ కి వినతి పత్రం



దోమ, నవంబర్ 04 (తెలంగాణ డైలీ న్యూస్) :
వికారాబాద్ జిల్లా దోమ మండలం బొంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని, అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతూ దోమ మండల ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేసిన దోమ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు, ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామంలో నివాసానికి తగిన ఇండ్లు ఉన్నవారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నారని ఆరోపించారు. కొందరు గల్లీ లీడర్లు, అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ అనుకూల వ్యక్తుల వద్ద నుండి కమీషన్లు తీసుకుని అక్రమంగా ఇండ్లు మంజూరు చేస్తున్నారని వాపోయారు. పటిష్టమైన ఇండ్లను సైతం కూల్చివేసి, మళ్లీ క్రొత్తగా ఇండ్లు కట్టుకునేందుకు ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. అర్హులైన నిరుపేదలను పక్కన పెట్టి, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి కొంతమందితో కుమ్మక్కై ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. అర్హత లేకపోయినా ఇండ్లు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన బాధ్యులపై, దానికి సహకరించిన అధికారులపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకుని, నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దోమ మండల అధ్యక్షుడు బొంపల్లి వెంకటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సాధారణ కార్యదర్శి యు. యాదయ్య, దోమ మండల మాల మహానాడు ఉపాధ్యక్షులు కావాలి ప్రభాకర్, ఏ. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..
- సర్పంచ్ విజయ పవన్ యాదవ్



దోమ, నవంబర్ 04 (తెలంగాణ డైలీ న్యూస్) :
అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని బొంపల్లి సర్పంచ్ విజయ పవన్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.మంగళవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అంతిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు గుడిసె రాములుతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమని అన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ లబ్ధిదారులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా తాము ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోసిన్ పాష, గ్రామపంచాయతీ కార్యదర్శి మీనా, డీలర్ నరేందర్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముబేర్, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కావలసింది.. అబద్ధాలు కాదు నమ్మకమైన పాలన

- పరిగిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అబద్ధాలపై నిప్పులు...
- ఎమ్మెల్యే ప్రజా వ్యతిరేక వైఖరిపై సొంత పార్టీ నేతల అసమ్మతి జ్వాలలు
- మళ్లీ కొప్పుల మహేష్ రెడ్డి సుపరిపాలన వైపే పరిగి ప్రజల చూపు...



పరిగి, నవంబర్ 03 (తెలంగాణ డైలీ న్యూస్):
పరిగి నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. మోసపూరిత మాటలు, అబద్ధపు హామీలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే వైఖరిపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని పరిగి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. పరిగిలో విలేకరుల సమావేశంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... పరిగి నియోజకవర్గ నికి నిజమైన అభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలన ఒక్క కొప్పుల కుటుంబంతోనే సాధ్యపడుతుంది. ఇదే విషయాన్ని నియోజకవర్గంలో ఊరూరా ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటు న్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్. వాటిని మించి స్థానిక ఎమ్మెల్యే రోజుకో పచ్చి అబద్ధం మాట్లాడుతున్నారు అని ప్రవీణ్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. రోజూ అబద్ధాలతోనే కాలం వెళ్లదీస్తున్న ఎమ్మెల్యే తీరుపై కాంగ్రెస్ సొంత పార్టీ నాయకులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ కోసం రక్తం చిందించి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే దిక్కులేకుండా పోయింది. ఇక సాధారణ ప్రజలకు ఈ ఎమ్మెల్యే ఏం న్యాయం చేస్తారు అంటూ కాంగ్రెస్ కేడర్ నిలదీస్తోంది. గతంలో 2014లోనూ ఇలాంటి అబద్ధాలు, మోసపూరిత మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తీరును ప్రజలు గుర్తుచేసు కుంటున్నారు. ఆ ఐదేళ్ల కాలంలో ఏ గ్రామానికి వెళ్లినా పచ్చి అబద్ధాలు మాట్లాడడం తప్ప, ఏ ఒక్క పని పూర్తి చేయకపోవడంతోనే 2019 ఎన్నికల్లో పరిగి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని ప్రవీణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మళ్లీ 2023 ఎన్నికల సమయంలో నూ కాంగ్రెస్ నాయకులు అదే తీరుగా వ్యవహరించారని ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. పరిగి ప్రాంతానికి రైలు మార్గం తీసుకొస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టారు. నియోజకవ ర్గానికి సాగునీరు తెచ్చి రైతుల పాదాలు కడుగుతామని సెంటిమెంట్ మాటలు మాట్లాడారు. చివరికి పరిగి ప్రజలు పెట్టిన నమ్మకాన్ని సొమ్ము చేసుకుని, గెలిచాక తీవ్రంగా వంచించారని వాపోయారు.

అభివృద్ధి పేరుతో రైతుల భూముల సేకరణ – కోట్ల సంపాదన..
2023 ఎన్నికల్లో అభయ హస్తం పేరిట మాటలు చెప్పి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే, తీరా అధికారంలోకి వచ్చాక చిన్న, సన్నకారు రైతుల పొట్టగొడుతున్నార ని ప్రవీణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు.అభివృద్ధి పేరిట పేద రైతుల వద్ద నుంచి సారవంతమైన భూములను బలవంతంగా లాక్కుంటు న్నారు. రైతుల జీవితాలను నాశనం చేస్తూ, భూ దందాలు చేస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడుతూ కోట్లకు కోట్లు సంపాది స్తున్నారు. అభివృద్ధి అంటే రైతుల పొలాలను లాక్కోవడమేనా? రైతులను రోడ్డున పడేయడమేనా? అని ప్రవీణ్ కుమార్ రెడ్డి నిలదీశారు. పరిగి నియోజక వర్గంలో ఎక్కడ చూసినా ఎమ్మెల్యే విధానాలపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది. ఉదయం నిద్రలేచిన కాడినుండి రాత్రి పడుకునేంత వరకు పచ్చి అబద్ధాలతోనే కాలం వెళ్లదీస్తూ, ఏ ఒక్క గ్రామంలోనూ అభివృద్ధి చేయలేకపోయారు.

– పరిగిని అభివృద్ధి పథంలో నిలిపిన కొప్పుల మహేష్ రెడ్డి,
ఈ దుర్మార్గమైన పరిస్థితుల్లో పరిగి నియోజకవర్గ ప్రజలు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొప్పుల మహేష్ రెడ్డి పాలనను బలంగా కోరుకుంటున్నా రని ప్రవీణ్ కుమార్ రెడ్డి కొనియాడారు. ?కొప్పుల మహేష్ రెడ్డి ఐదేళ్ల పదవీకాలంలో ఏకంగా రెండేళ్లు భయానక కరోనా మహమ్మారితోనే గడిచిపోయాయి. ఆ క్లిష్ట సమయంలో సైతం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొప్పుల మహేష్ రెడ్డి ప్రజలకు అండగా నిలిచారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ నిత్యావసరాలు, ఉచిత వైద్య సదుపాయా లు అందిస్తూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. కరోనా పోగా మిగిలిన కేవలం మూడేళ్ల స్వల్ప కాలంలోనే పరిగి నియోజకవర్గాన్ని అద్భుతమైన అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కొప్పుల మహేష్ రెడ్డి సొంతం. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలు, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు, శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి కొప్పుల మహేష్ రెడ్డి రాత్రింబవళ్లు శ్రమించారు.

– మళ్లీ కొప్పుల మహేష్ రెడ్డి నాయకత్వమే శ్రీరామరక్ష...
రెండేళ్లు మహమ్మారితో పోయినా, మిగిలిన మూడేళ్లలోనే పరిగి రూపురేఖలు మార్చిన కొప్పుల మహేష్ రెడ్డి పాలనే నియోజకవ ర్గానికి శ్రీరామరక్ష అని ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. ?ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే మోసాలు, పచ్చి అబద్ధాలు, భూకబ్జాలతో విసిగిపోయిన పరిగి ప్రజలు... మళ్లీ పరిగిలో కొప్పుల మహేష్ రెడ్డి నాయకత్వంలోని సుపరిపాలన రావాలని గట్టిగా నిశ్చ యించుకున్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే అబద్ధాలకు పరిగి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పడం ఖాయమని ప్రవీణ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు.

- ఎస్సై రమేష్ కుమార్ హెచ్చరిక



కుల్కచర్ల, నవంబర్ 1 (తెలంగాణ డైలీ న్యూస్) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల రక్షకభట నిలయ పరిధిలో అక్రమంగా వ్యవసాయ యంత్రం (ట్రాక్టర్) ద్వారా మట్టి రవాణా చేస్తున్న వాహనాన్ని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో టిఎస్ 31 ఎచ్ 6671 సంఖ్య గల వాహనాన్ని నడుపుతున్న ముసలి హన్మంతు (తండ్రి: పెంటయ్య, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: అనంతసాగర్ గ్రామం) పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు రమేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మట్టి, కంకర లేదా ఇతర గని సంబంధిత ఖనిజాలను అక్రమంగా తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, సంబంధిత వాహనాలను జప్తు (సీజ్) చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాహన యజమానులు, నడిపేవారు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అక్రమ రవాణాకు సహకరించే వారిపై కూడా చట్టప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రజలు అక్రమ రవాణా లేదా గనుల తవ్వకాల కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

బీసీ జనగణనలో కులాలవారీగా కోడ్‌లు కేటాయించాలి.

- జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ కోరిన - బీసీ నాయకులు



పరిగి, నవంబర్ 04 (తెలంగాణ డైలీ న్యూస్) :
త్వరలో చేపట్టనున్న దేశవ్యాప్త జనాభా లెక్కల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం, ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బీసీ జనగణనకు ప్రత్యేక కాలమ్ కేటాయించాలని, అలాగే ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి తక్షణమే సిఫారసు చేయాలని జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ సాధ్వి నిరంజన్ జ్యోతికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ... దేశంలో మెజారిటీ జనాభా ఉన్న బహుజనులకు, బీసీలకు సరైన ప్రాతినిధ్యం, సంక్షేమ ఫలాలు అందాలంటే స్పష్టమైన బీసీ జనగణన అవసరమని స్పష్టం చేశారు. జనాభా లెక్కల్లో కులాలవారీగా సమాచారం సేకరించినప్పుడే బహుజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సరైన ప్రణాళికలు రూపొందించ వచ్చని తెలిపారు. ఈ విషయంలో జాతీయ బీసీ కమిషన్ చొరవ తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు.

– తెలంగాణలో బీసీలపై దాడులు అరికట్టాలి...
ఇదే సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న దాడులను, పోలీసుల వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురా వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలం గాణ రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. బహు జనుల హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయ సాధనకు ప్రభు త్వం తక్షణమే స్పందించి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు రఘుపతి, సిద్ధప్ప యాదవ్, యాదగిరి, ఆశిష్ గౌడ్, వెంకటేష్ యాదవ్, తదితరులు, బిసి నాయకులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు మిడ్‌లైన్ టెస్టులు.

- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తాన్



పరిగి, నవంబర్ 04 (తెలంగాణ డైలీ న్యూస్) :
పాఠశాలల్లో విద్యార్థుల ప్రగతిని అంచనా వేసేందుకు నిరంతర మూల్యాంకనం అత్యంత ముఖ్యమని వికారాబాద్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తాన్ తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో బేస్‌లైన్ టెస్ట్ నిర్వహించినట్లే, ఈ నవంబర్‌లో విద్యార్థులకు మిడ్‌లైన్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.వికారాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి ర్యాంక్‌లో నిలబెట్టేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇప్పటి నుంచే విద్యార్థులకు ప్రాక్టీస్ టెస్టులు నిర్వహించాలని సూచించారు. మంగళవారం పరిగి జడ్పీహెచ్ఎస్ నెంబర్-1 పాఠశాలలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల విద్యుత్ ప్రగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్ర మంలో పరిగి మండల విద్యాధికారి అంజయ్య, పరిగి జడ్పీహెచ్ఎస్ నెంబర్-1 పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, రిసోర్స్ పర్సన్లు ఎండీ ఉస్మాన్ అలీ, రాజేష్, అకాడమిక్ ప్యానెల్ టీమ్ మెంబర్ లక్ష్మణ్, పరిగి జడ్పీహెచ్ఎస్ నెంబర్-1, చిట్యాల కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్వకుంటలో ఉచిత మెగా వైద్య శిబిరం



మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 03

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంటలో మంగళవారం వైభవ్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యం హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్‌తో పాటు గుండె సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించిన ఆర్వీఎం హాస్పిటల్ యాజమాన్యానికి క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైభవ్ ఫ్రెండ్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు కొండల్ రెడ్డి, అధ్యక్షులు మసూద్ అలీ, కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి పందిరి రవీందర్, దొడ్ల రాజు, టి. బాపురెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, వైద్యులు భవిత, ప్రశాంత్, హర్షిత, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం ఫారం--18 అందజేత...

ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో పాటు సిబ్బందికి ఫారాలు పంపిణీ....



వనపర్తి బ్యూరో నవంబర్ 3 హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని ఏఐపీసీ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐపీసీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు జి. నాగార్జున, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు ఎత్తం చరణ్‌రాజ్ ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ కార్యాలయాన్ని సందర్శించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరిమళతో పాటు కార్యాలయ సిబ్బందికి ఫారం--18 అందజేశారు. ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ ఫారం--18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, పుట్ట బాలరాజు, కుమార్, రాజు, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

దివ్యశక్తి మిల్లుకు కాలుష్య నియంత్రణ మండలి నోటీసులు

- మూసివేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలనలు పూర్తి..

- దివ్యశక్తి పేపర్ మిల్లుపై రైతుల పోరాటానికి విజయం

కొందుర్గు, నవంబర్ 04 (తెలంగాణ డైలీ న్యూస్) :

షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో గల దివ్యశక్తి పేపర్ మిల్ ప్రాంగణంలో సాగుతున్న తీవ్ర కాలుష్య ఉల్లంఘనలపై రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. స్థానిక గ్రామానికి చెందిన జిల్లెల్ల బాలరాజు ప్రజావాణిలో సమర్పించిన ఆధారసహిత ఫిర్యాదు ఆధారంగా స్పందించిన అధికారులు, కంపెనీ నిర్వాహకుల బాగోతాన్ని పూర్తిగా రట్టు చేశారు. ఈ క్రమంలో పరిశ్రమలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించగా దిగ్భ్రాంతికర రీతిలో ఏడు ప్రధాన కాలుష్య ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఈ తీవ్ర ఉల్లంఘనల నేపథ్యంలో పరిశ్రమను తక్షణమే సీజ్ చేసే దిశగా నిబంధనల ప్రకారం చర్యలు వేగవంతం కాగా,



అధికారులు కంపెనీకి అత్యంత కఠినమైన కారణం చూపించు నోటీసులు జారీ చేశారు.


– భూగర్భ జలాల్లోకి విష రసాయనాలు...

తనిఖీల్లో రట్టయిన దారుణాలు కంపెనీ యాజమాన్యం పర్యావరణ చట్టాలను పూర్తిగా అణచివేస్తూ వ్యవహరిస్తున్న తీరును అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఆధారాలతో సహా నమోదు చేశారు. పరిశ్రమ నుంచి వెలువడే అత్యంత ప్రమాదకర రసాయన వ్యర్థ జలాలను యథేచ్ఛగా బయటకు వదిలేస్తున్నారు. పరిశ్రమల నిబంధనల ప్రకారం బొత్తిగా వ్యర్థ నీరు బయటకు రాకుండా చూడాల్సిన వ్యర్థ జలాల నిరోధక నిబంధనలను కంపెనీ పూర్తిగా గాలికొదిలేసింది. ప్లాంట్ చుట్టుపక్కల ఉన్న సాగు భూములలోకి, పరిశ్రమ ప్రాంగణం వెలుపల కంపెనీకి చెందిన ఖాళీ స్థలాల్లోకి రసాయన వ్యర్థాలను యథేచ్ఛగా నింపి మడుగులు ఏర్పరిచారు. పరిశ్రమ ప్రాంగణంలో లోతైన గుంతలు తవ్వి, నీటి బోరు గొట్టాల ద్వారా నేరుగా విషపూరిత జలాలను గర్భ జలాల్లోకి వదులుతూ భూగర్భ జల వనరులను పూర్తిగా విషతుల్యం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు సంబంధించిన ఉత్తరువులలోని షెడ్యూల్ బి నిబంధనలు మరియు ఇతర షరతులను దివ్యశక్తి యాజమాన్యం తృణప్రాయంగా ఉల్లంఘించింది. వ్యర్థ జలాల శుద్ధి ప్లాంట్ క్లారిఫైర్ పూర్తిగా పనిచేయకుండా నిలిచిపోయిందని అధికారులు నిర్ధారించారు. ఉత్పత్తి ప్రక్రియలో నీటిని పునరుత్పత్తి చేయకుండా, రసాయన నీటిని చుట్టుపక్కల పరిసరాల్లోకి వదిలేస్తూ పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తున్నారు.

– చట్టాలు – సర్వే నంబర్ల ఆధారంగా మూసివేత నోటీసులు

కొందుర్గులోని సర్వే నంబర్లు 207, 208, 209, 210 లలో నిర్వహిస్తున్న దివ్యశక్తి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై చట్టపరమైన కఠిన చర్యలకు కాలుష్య నియంత్రణ మండలి





REGIONAL OFFICE
Floor, Sposrthi Bhavan, Opp: Metro Pi
Collectorate Complex, Lakdikapul, Hyde
e-mail: ee-hyd-tspcb@telangana.go
ABU
MENTAL ENGINEER
No. 102/Comp/TGPCB/ROH/RRD/2026- Date:

Sub : TGPCB – RO, Hyderabad – M/s. Deevya Shakti India Private Limited, Sy. 207, 208, 209 & 210, Kondurg (V & M), Rangareddy District – Compli regarding water pollution – Inspection of the industry on 18.09.2026 an 23.10.2026 – Violations of CFO conditions – **Show-Cause Notice** – Issued – Reg.

Ref :
1. CFO Order No. 143-MBNR/TSPCB/ZOH/TS-iPASS/CFO/2022-560, dated 15.12.2022.
2. CFE (Expansion) Order dated 14.03.2024.
3. CFE (Expansion) Order dated 24.06.2025.
4. Complaint filed by Sri Jillela Balaraju, forwarded by the Mandal Praja Parishad Development Officer, Kondurg, vide letter dated 24.08.2026 (Janavani ID: 24917).
5. Inspections of the industry by Board officials on 18.09.2026 and 23.10.2026.
6. Laboratory analysis reports dated 05.10.2026 and ambient air quality monitoring report dated 19.09.2026.

* * *

WHEREAS, M/s. Deevya Shakti India Private Limited, located at Sy. Nos. 207, 208, 209 & 210, Kondurg Village and Mandal, Rangareddy District, is engaged in the manufacture of White Board, Kraft Board and Duplex Board and has obtained Consent for Operation (CFO) from the Telangana Pollution Control Board vide order dated 15.12.2022 for production of White Board, Kraft Board & Duplex Board – 85,000 TPA and Waste Plastic Granulation – 2.5 TPD, valid up to 30.11.2027.

WHEREAS, your industry has subsequently obtained CFE (Expansion) orders dated 14.03.2 and 24.06.2025 for expansion of its manufacturing activities and associated power gene ities.

AS, the Board received a complaint filed by Sri Jillela Balaraju alleging wa e industry, forwarded by the Mandal Praja Parishad Development O 24.08.2026 (Janavani ID: 24917).

e complaint, the Board officials inspect owing violations:

నిబంధనలను కంపెనీ పూర్తిగా రంగం సిద్ధం చేసింది. కాలుష్య నివారణ నియంత్రణ చట్టం 1974, వాయు కాలుష్య నివారణ నియంత్రణ చట్టం 1981, నీటి కాలుష్య నివారణ చట్టంలోని సెక్షన్ 33 ఏ, సెక్షన్ 31 ఏ ప్రకారం కంపెనీపై క్రిమినల్ చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్లాంట్‌ను మూసివేసేందుకు అధికారులు తుది నోటీసులు జారీ చేశారు.

–యాజమాన్యం తీరుపై రైతుల ఆగ్రహం

దివ్యశక్తి పేపర్ మిల్ యాజమాన్యం తమ స్వార్థ లాభాల కోసం పరిసర గ్రామాల ప్రజల ప్రాణాలతో, రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని కొందుర్గు గ్రామ ప్రజలు, పరిసర రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట భూములు పాడైపోవడమే కాకుండా, తాగునీరు కూడా విషతుల్యమవుతోందని, లాభాల పక్షాన నిలబడి ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టిన కంపెనీని తక్షణమే సీజ్ చేసి శాశ్వతంగా మూసివేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఆలస్యంగానైనా స్పందించి కంపెనీ అక్రమాలను వెలికితీసి మూసివేత దిశగా చర్యలు ప్రారంభించడంపై స్థానిక రైతులు జిల్లెల రాములు, జిల్లెల సత్యయ్య, రాంచంద్రయ్య, కొత్త రాజు, వజ్రం, మాన్యయ్య, బోయ శివయ్యతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

రైతు చేతిలోనే నెల ఆరోగ్యం.. పాలెం కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైల



బిజినాపల్లి నవంబర్ 3. ఇతర పంటలు పంట మార్పిడి యజమాన్యం వంటి పద్ధతులతోనే నేల ఆరోగ్యానికి వాడుకోవచ్చునని ముఖ్యంగా నేల ఆరోగ్య రైతు చేతుల్లోనే ఉందని పాలెం కేవీకే ఓ సైలా అన్నారు మరి సాగు తర్వాత చిరుధాన్యాల సాగును చేపట్టినట్లయితే చాలా ఆరోగ్యంగా ఉంటుందని అందమైన యజమాన్య పద్ధతులు చేపట్టాలన్నారు మంగళవారం మండలంలోని పాలెం కేవీకే ప్రాంగణంలో నేల సంపూర్ణ ప్రచార కార్యక్రమంపై రైతులు అవగాహన సదస్సు నిర్వహించారు డాక్టర్ చిరంజీవి డాక్టర్ వి దివ్యరాణిలు మాట్లాడుతూ నెలల్లో కృత్రిమ పెరుగు బదులుగా సేంద్రియ ఎరువు ఉపయోగించాలి భూసార పరీక్షల అనంతరం అధికారులు సూచించిన మేర మాత్రమే కృత్రిమ ఎరువు వాడాలన్నారు వేసవిలో నేలను లోతుగా కలియ దున్నాలని పంట నష్టాలను పొలంలో కాల్చరాదని అన్నారు సదస్సు 45 మంది రైతులు పాల్గొన్నారు

ఉమ్మడి పాలమూరు జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు.

పాలమూరు అంతులేని నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. 10 టీఎంసీల సామర్థ్యమున్న జూరాల ద్వారా 5.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. 22 టీఎంసీల సామర్థ్యం ఉన్న శ్రీరంగాపురం రిజర్వాయర్‌కు వెళ్లే కాలువకు బీఆర్ఎస్ సర్కారు మరమ్మతు చేసి ఉంటే 20 వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లు అందేవని గుర్తుచేశారు.ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా కేసీఆర్ పెడచెవిన పెట్టారన్నారు. లక్షల కోట్లు అప్పు చేసి కుడా జూరాల కింద గట్టు, గుడ్డెందొడ్డి రిజర్వాయర్లు నిర్మించలేదని ధ్వజమెత్తారు. ఈ రెండు రిజర్వాయర్లు నిర్మించి ఉంటే నేడు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని వివరించారు.కల్వకుర్తి లిఫ్ట్ కింద 20 టీఎంసీల రిజర్వాయర్ నిర్మించాల్సి ఉన్నా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చ్ఞశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 15 టీఎంసీల సామర్థ్యంతో గుడ్డెందొడ్డి రిజర్వాయర్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు...

బొప్పలి వెంకటేష్ బొప్పలి వెంకటేష్ యాదవ్ కు ఘనంగా 'సేవరత్న అవార్డు' ప్రదానం

హైదరాబాద్:

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బొప్పలి వెంకటేష్ యాదవ్ ప్రతిష్టాత్మకమైన 'సేవరత్న అవార్డు'ను అందుకున్నారు.హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి మెయిన్ హాల్‌లో శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ మరియు శ్రీ నటరాజ నృత్య సంగీత అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో "స్వర సప్త సంగీత వాద్య నృత్య సమ్మేళనం" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో సమాజంలో ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి నిర్వాహకులు బొప్పలి వెంకటేష్ యాదవ్ గారిని 'సేవరత్న అవార్డు'తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు, ప్రముఖులు మరియు సాంస్కృతిక దిగ్గజాలు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు మరియు ఫౌండర్ బి. నాగేంద్ర యాదవ్ బొప్పలి వెంకటేష్ యాదవ్ గారి సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



డిసెంబర్ 15 నుంచి ఆశాల నిరవధిక సమ్మె

మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు

నర్సంపేట నవంబర్ 3(:

ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు తెలిపారు.ఈ మేరకు నర్సంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, బాంజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు ఆశా కార్యకర్తలతో కలిసి సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా గోనె యువరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని ఆరోపించారు. తమ సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా



స్పందన లేకపోవడంతో ఆశా కార్యకర్తలు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నారని తెలిపారు. డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆశా కార్యకర్తలు విధులను బహిష్కరించి సమ్మె చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పీపీ యూనిట్ అధ్యక్షురాలు సంధ్య, బాంజీపేట పీహెచ్‌సీ అధ్యక్షురాలు సునీత, నాయకులు లలిత, రమ, సరోజన, లత, విజయ పాల్గొన్నారు.

బుధవారం, నవంబర్ 04, 2026
తెలంగాణ డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు
4


హైదరాబాద్ శివార్లలో అక్రమ బోర్లను టార్గెట్ చేసిన హైడ్రా

హైదరాబాద్: అక్రమ బోర్లపై హైడ్రా ప్రత్యేక దృష్టి సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో 7 బోర్లు, 6 వాటర్ సంపుల ధ్వంసం అనుమతులు లేని భూగర్భ జలాల వాణిజ్య వినియోగంపై ఉక్కుపాదం ట్యాంకర్ల వేగానికి చెక్ పడటంతో హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు హైదరాబాద్, దాని శివారు ప్రాంతాల్లో అక్రమంగా భూగర్భ జలాలను తోడేస్తూ సాగిస్తున్న నీటి వ్యాపారంపై హైడ్రా (ఉక్కుపాదం మోపుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేసి, నీటిని ట్యాంకర్ల ద్వారా అమ్ముకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం భారీ ఆపరేషన్ చేపట్టింది.ఈ ఆపరేషన్‌లో భాగంగా తెల్లాపూర్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో 7 అక్రమ బోర్‌వెల్‌లను పైపులతో సహా తొలగించి, వాటిని పూర్తిగా పూడ్చివేసింది.



అలాగే, నీటి నిల్వ కోసం నిర్మించిన 6 భారీ వాటర్ సంపులను కూడా అధికారులు ధ్వంసం చేశారు. నీటి రవాణాకు ఉపయోగిస్తున్న ట్యాంకర్లను సీజ్ చేసి, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేశారు.భూగర్భ జలాలు అడుగంటిపోకుండా కాపాడటంతో పాటు, స్థానిక ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా చూసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గత కొంతకాలంగా నీటి ట్యాంకర్లు అతివేగంగా, నిర్లక్ష్యంగా ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయని, తమ ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని పలు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల వాసులు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో హైడ్రా ఈ చర్యలకు ఉపక్రమించింది.హైడ్రా తీసుకుంటున్న చర్యలతో తమకు ప్రాణభయం తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటల సమీపంలో జరుగుతున్న అక్రమ నీటి దందాను పూర్తిగా అరికట్టాలని వారు కోరుతున్నారు. అనుమతులు లేని బోర్లపై నిఘా కొనసాగిస్తామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలి: ఎమ్మెల్యే కూనంనేని



ఖమ్మం, నవంబర్ 3: జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి బీడు భూములుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణను కరువు రాష్ట్రంగా ప్రకటించాలని.. కరువు ప్రభావిత ప్రాంతాలకు వెంటనే ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎండిపోయిన పంటలకు, బీడు భూములకు పంట నష్టపరిహారం అందించాలని కోరారు. వరి పంటకు ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి తదితర పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ కూలీలకు రూ.10 వేల కరువు భత్యం అందించాలని, రేషన్ బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని సూచించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు సమస్యపై దృష్టి సారించకుండా ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకుంటున్నాయని కూనంనేని విమర్శించారు. రైతులు పంటలు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్రానికి రూ.25 వేల కోట్ల కరువు సహాయ నిధిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు భగం హేమంతరావు, జిల్లా నాయకులు దొండపాటి రమేష్, ఎర్రబాబు పాల్గొన్నారు.

తెలంగాణలో భయానకమైన పరిస్థితులు ఉన్నాయి

హైదరాబాద్:



తెలంగాణలో భయానకమైన పరిస్థితులు ఉన్నాయి. నీళ్లపై ఆధారపడిన పరిశ్రమలు మూతపడే పరిస్థితి వచ్చింది. ప్రకృతి వైపరిత్యాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ ఆరోపించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కరువును ఎదుర్కోవడంలో ఏపీ ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించింది. 750 టీఎంసీల గోదావరి నీళ్లు, 50 టీఎంసీల కృష్ణా నీళ్లు ఏపీకి తీసుకెళ్లారన్నారు. అమిత్ షా,రేవంత్ రెడ్డి ఇద్దరూ పోటీ పడి విమర్శలు చేసుకున్నారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి ధర్నా,హైదరాబాద్ కు వచ్చి అమిత్ షా పాదయాత్రతో తెలంగాణకు ఏం ఒరిగిందని ప్రశ్నించారు.కాంగ్రెస్,బీజేపీ రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయి అని మండిపడ్డారు. అమిత్ షా హైదరాబాద్ కు వచ్చి గుడికి వెళ్లారు. పాదయాత్ర చేశారు. సభలో మాట్లాడి ఢిల్లీకి వెళ్లిపోయారు. తెలంగాణలో కరువుపై అమిత్ షా ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ఎందుకు కరువుపై అమిత్ షా కు చెప్పలేదన్నారు. దేశాన్ని మోదీ, అమిత్ షా ఇద్దరు పాలిస్తున్నారు. దేశంలో డి ఫాక్టో పీఎం అమిత్ షా అని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి తెలంగాణను లూటీ చేస్తున్నారు. వేల కోట్లు దండుకుంటున్న రేవంత్ రెడ్డిని మోదీ, అమిత్ షా ఎందుకు కాపాడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి మరో హిమంత బిశ్వ శర్మ లా మోదీ, అమిత్ షా కు కనిపిస్తున్నారు. రేవంత్ రెడ్డి పైన మోదీ, అమిత్ షా కు ప్రత్యేకమైన ప్రేమ ఉందని పేర్కొన్నారు. కేంద్రం 20 వేల కోట్లు ఇవ్వాలని ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఎందుకు చిన్న ధర్నా చేయలేదని సూటి ప్రశ్నించారు.రేవంత్ రెడ్డిపై ఇప్పటికీ కేసు ఉందని గుర్తు చేశారు. డీజీపీ రాష్ట్రంలో అనుముల రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు పాల్వాయి స్రవంతి ,కె .కిషోర్ గౌడ్ ఉన్నారు.

పత్తికి ఎల్‌నినో ఎఫెక్ట్ తగ్గిన దిగుబడి.. పెరిగిన ఖర్చులు

వరంగల్: ఎల్‌నినో ఎఫెక్టుతో ఈ సంవత్సరం పత్తి దిగుబడి తగ్గింది. సాగు ఖర్చు విపరీతంగా పెరిగింది. మద్దతు ధర మాత్రం రూ.8500ల నుంచి రూ.9160 ల వద్దే కొట్టుమిట్టాడుతోంది. దీంతో రైతులు పత్తి అమ్మడానికి వెనుకంజ వేస్తున్నారు. గిట్టుబాటు ధర క్వింటాకు రూ.12వేలు కావాలని కోరుతున్నారు. అదే విషయాన్ని రైతు సంఘాలు సైతం ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి క్వింటాకు రూ.12 వేలు ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాయి. సీసీఐ చేత పత్తి కమర్షియల్ కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.ఈ ఖరీఫ్ సీజన్ నుంచి ఎల్‌నినో ఎఫెక్టుతో వర్షాలు సకాలంలో కురువక, నీటి వసరులు అందుబా టులో లేక పంటల దిగుబడి చాల వరకు తగ్గిపోయింది. ముఖ్యంగా పత్తి ఎకరానికి 10-12 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం 5- 7 క్వింటా ళ్లకు పడిపోయింది. మరోవైపు సాగు ఖర్చులు ఎక రానికి రూ.50 వేల వరకు పెరగడంతో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా తయారైంది.



పెట్టిన పెట్టిన పెట్టుబడికి, చేసిన కష్టానికి నష్టం రాకుండా ఉండాలంటే రూ.12 వేలు మద్దతు ధర ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.ఈ సీజన్‌లో పత్తి దిగుబడి తక్కువగా రావడం.. మార్కెట్లలో ధరలు తగ్గడంతో రైతులు మంచి ధర వచ్చినప్పుడే అమ్ముకుందామని ఎదురు చూస్తున్నా రు. ఫలితంగా దాదాపుగా అన్ని మార్కెట్లలో పత్తి అమ్మకాలు తగ్గిపోయాయి.గిట్టుబాటు ధర కోసం ఎదురు చూపులుతొందరపడి పంటను అమ్ముకుంటే నష్టమే తప్ప లాభం లేదని గ్రహించిన రైతులు గిట్టుబాటు ధర కోసం ఎదురు చూస్తున్నారు. తప్పనిసరి అయితే బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సీసీఐ చేత కమర్షియల్ కొనుగోళ్లు చేపట్టాలని, రూ.12 వేలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం రూ.1000లు బోనస్ ప్రకటించాలి..సదానందం, రైతు, గీసుగొండ మండలంరైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటకు మద్దతు ధర లభించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తనవంతు సహకారంగా క్వింటాకు వెయ్యి రూపాయల చొప్పున బోనస్ అందించి ఆదుకోవాలి. అప్పుడే రైతులకు నష్టాలు తగ్గి పంట సాగుకు ముందుకు వస్తారు.పత్తికి 12 వేలు ఇవ్వాల్సిందే..మంద సంజీవ, రైతు, చెన్నారం, వర్ధన్నపేటప్రస్తుత కరువు పరిస్థితు ల్లో పంట దిగుబడి తగ్గింది. పెట్టుబడి పెరిగింది. ఈ నేపథ్యంలో రైతుకు నష్టం వాటిల్లకుండా ఉండాలంటే పత్తికి క్వింటాకు రూ.12 వేలు ఇవ్వాల్సిందే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పెషల్ ప్యాకేజీ కింద తీసుకుని పత్తి రైతులను ఆదుకోవాలి.

వారిని సస్పెండ్ చేయవద్దు.. మంత్రి శ్రీధర్‌బాబుకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చురకలు!

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. పెద్దపల్లి జిల్లా రాజకీయాల్లో మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ మధ్య విభేదాలు తాజాగా తెరపైకి వచ్చాయి. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన రాహుల్ గాంధీ సభకు హాజరుకాని ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావులపై సస్పెన్షన్ వేటు వేయొద్దంటూ మంత్రి శ్రీధర్‌బాబుకు ఎంపీ గడ్డం వంశీకృష్ణ వ్యంగ్యంగా లేఖ రాయడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గతంలో పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు నేతలను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఇప్పుడు సభకు రాని నేతలపైనా అదే చర్య తీసుకోవద్దంటూ ఆయన చురకలు అంటించారు.నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ నిర్వహించిన భారీ సభకు



పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అయితే ఈ సభకు ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావుతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు కూడా హాజరుకాలేదనే అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ రాసిన లేఖ పార్టీలో చర్చకు దారితీసింది. గతంలో కాకా ట్రస్టు ఆధ్వర్యంలో ఓ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినందుకు ఓ మహిళా ప్రజాప్రతినిధి తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలపై సస్పెన్షన్ వేటు వేసిన విషయాన్ని వంశీకృష్ణ తన లేఖలో ప్రస్తావించారు. పిల్లలకు మంచి పని చేసినందుకే వారిపై చర్యలు తీసుకున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. అదే తరహాలో ఢిల్లీలో రాహుల్ గాంధీ నిర్వహించిన సభకు హాజరుకాని శ్రీధర్‌బాబు, మక్కన్ సింగ్ ఠాకూర్, విజయరమణారావులను కూడా సస్పెండ్ చేయాలని కోరాలా? అంటూ చురకలు అంటించారు.అలాగే కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ, నాయకుల బాధ్యతలు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ.. సభకు హాజరుకాని నేతలపై చర్యలు తీసుకోవాలనే వాదనను వ్యంగ్యంగా ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్‌బాబుకు రాసిన ఈ లేఖ ద్వారా పార్టీలోని అంతర్గత పరిస్థితులపై తన అసంతృప్తిని వంశీకృష్ణ వ్యక్తం చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
ఇప్పటికే పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్‌లో మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ వర్గాల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఈ లేఖతో ఆ విభేదాలు మరోసారి చర్చకు వచ్చాయి. అసలే ప్రజల్లో పార్టీ నాయకులపై వ్యతిరేకత ఉందని భావిస్తున్న తరుణంలో.. నేతల మధ్య అంతర్గత విభేదాలు పార్టీకి ఇబ్బందికరంగా మారుతున్నాయని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

తల్లిని, బిడ్డని ఒక్కటి చేసి..ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్



హైదరాబాద్: ఉపాధి కల్పిస్తామని నమ్మించి మోసం చేయడంతో మస్కట్‌లో చిక్కుకుపోయిన వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గానికి చెందిన తుప్పుడు లక్ష్మిని సురక్షితంగా స్వదేశానికి రప్పించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన మాట నిలబెట్టుకున్నారు. నెల రోజుల్లోనే తల్లిని ఇంటికి తీసుకొస్తానని ఆమె కుమారుడు రాజుకు ఇచ్చిన హామీని నెరవేర్చి ఆ కుటుంబంలో ఆనందం నింపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలోని గోకఫసల్వాద గ్రామానికి చెందిన తుప్పుడు లక్ష్మి, భర్త వెంకటప్ప ఉపాధి కోసం ఫిబ్రవరి 27న మస్కట్‌కు వెళ్లారు. అయితే అక్కడికి చేరుకున్న తర్వాత ఏజెంట్ చెప్పిన పనికి భిన్నమైన పని అప్పగించడంతో ఆమె తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాకుండా యజమాని (కఫీల్) ఆమె పాస్‌పోర్టును స్వాధీనం చేసుకుని స్వదేశానికి పంపించేందుకు నిరాకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.తనను విదేశాలకు పంపించిన ఏజెంట్ కూడా ఫోన్‌కు స్పందించకుండా, తిరిగి భారత్‌కు పంపించేందుకు రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు లక్ష్మి కుటుంబానికి తెలిపింది. ఈ క్రమంలో ఆమె వైఫై, సిమ్ కార్డు సేవలు కూడా నిలిచిపోవడంతో కుటుంబ సభ్యులతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. చివరకు పక్కింటి వారి ఇంటర్నెట్ సహాయంతో తన కుమారుడు రాజును సంప్రదించి అక్కడ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

బైపాస్ వద్ద గుండె, లివర్‌ను పోలిన అవయవాలు.. మహబూబాబాద్ జిల్లాలో కలకలం



మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలో రోడ్డుపై గుండె, లివర్‌ను పోలిన అవయవాలు కనిపించడం కలకలం రేపింది. చిన్న వంగర బైపాస్ వద్ద అవయవాలు కనిపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. దీనిపై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు రహదారి పక్కన పడివున్న అవయవాలను పరిశీలించారు. అవి మానవ అవయవాలా? లేక జంతువులకు సంబంధించినవా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ అవి మానవ అవయవాలైతే ఏదైనా హత్య జరిగిందా? అనే కోణంలోనూ అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు. అవయవాలపై పరిశీలన అనంతరం పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

యూట్యూబ్ చూసి దొంగతనాలు చేసే మోస్ట్‌వాంటెడ్ ఫ్యామిలీ ఉమెన్

హైదరాబాద్ : చూడటానికి చాలా అమాయకురాలు. మాట కలిపితే ఎంతో ఆప్యాయంగా పలకరిస్తుంది. ఏ అవసరం వచ్చినా పక్కింటి వాళ్లకు నేనున్నానంటూ భరోసా ఇస్తుంది. కొత్తగా ఇల్లు అద్దెకు తీసుకుని క్షణాల్లో చుట్టుపక్కల వారితో కుటుంబసభ్యురాలిగా కలిసిపోవడం ఆమె నైజం. కానీ దాని వెనుక ఉన్న అసలు కథ తెలుసుకొని పోలీసులే ఖంగుతిన్నారు. పగలు ఎంతో పద్ధతిగా, కలుపుగోలుగా కనిపించే ఆ మహిళ పక్కింట్లో ఎవరూ లేని సమయం చూసి తన అసలు స్వరూపాన్ని బయటపెడుతుంది. యూట్యూబ్‌ను గురువుగా మార్చుకుని పోలీసులకే చెమటలు పట్టించింది ఈ హైటెక్ కిలాడీ.అద్దె ఇల్లు తీసుకుని, పక్కింటి వారితో స్నేహం నటించిఆ మె ఫ్లైట్ పూర్తిగా భిన్నం. అద్దె ఇల్లు తీసుకుని, పక్కింటి వారితో స్నేహం నటించి వారింట్లోనే



దోచుకోవడం ఆమె స్పెషాలిటీ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన పాగా జయ ఆర్థిక ఇబ్బందులతో ఇంజనీరింగ్ తొలి ఏడాదిలోనే చదువుకు స్వస్తి పలికింది. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో నగరానికి వచ్చి నేరాల బాట పట్టింది. నగరానికి చెందిన వ్యక్తినే ప్రేమ వివాహం చేసుకున్న జయ ఉప్పల్‌లోని న్యూ భరత్ నగర్‌లో నివాసం ఉంటూ పక్కా ప్లానింగ్‌తో వరుస చోరీలకు స్కెచ్ వేసింది.నిందితురాలు అద్దె ఉండే ఇంట్లో పక్కింటి వారితో స్నేహంగా ఉన్నట్లు నటిస్తుంది. అవసరం ఉందని పక్కింటి వారి తాళాలు తీసుకుంటుంది. అచ్చం అలాంటి నకిలీ తాళాలనే తయారు చేసుకుంటుంది. ఆ తరువాత పక్కింట్లో ఎవరూ లేని సమయం చూసి బురఖా వేసుకొని దొంగతనం చేస్తుంది. నిందితురాలు జయ యూట్యూబ్?లో చూసి నేర్చుకున్న టెక్నిక్?తో, ఎప్పుడూ తన వెంట ఉండే హ్యాండ్ కట్టర్ మెషిన్?తో బీరువా పగలగొట్టి చోరీ చేస్తుంది – సుమతి, మల్కాజిగిరి సీపీదొంగలించిన నగలు ఆన్?లైన్?లో అమ్మకంచోరీల కోసం జయ ఆడిన మైండ్ గేమ్ అంతా ఇంతా కాదు. కట్టుకున్న భర్తకు సైతం అనుమానం రాకుండా వేరే ఊరికి వెళ్తున్నట్లు నమ్మించి బస్?స్టాండ్ వరకు వెళ్లేది. అక్కడి నుంచి గుట్టుగా క్యాబ్ బుక్ చేసుకుని మళ్లీ నగరంలోకే వచ్చి తన టార్గెట్?ను ఫినిష్ చేసేది. దొంగిలించిన ఆభరణాలను ఎక్కడ, ఎలా విక్రయించాలనేది కూడా ఆన్లైన్?లోనే నేర్చుకుంది. ఆన్లైన్ ప్లాట్ ఫామ్స్ ద్వారా కొనుగోలుదారులను సంప్రదించి కాజేసిన సొత్తును విక్రయించేది. దాంతో వచ్చిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడిపేది. ఉప్పల్, మేడిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జగద్గిరిగుట్ట పరిధిలో ఏకంగా ఐదు దొంగతనాలకు పాల్పడి మోస్ట్ వాంటెడ్?గా మారింది.

జనరల్ న్యూస్

అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేసిన దిగ్గజ ప్లేయర్.



100 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన చిన్మయ్ సుతార్..!కొద్ది రోజుల క్రితం చిన్మయ్ సుతార్ రంజీ ట్రోఫీ చరిత్రలోనే అరుదైన ఘనత సాధించాడు. నాగాలాండ్‌పై 517 బంతులు ఎదుర్కొని అజేయంగా 400 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 46 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. రంజీ ట్రోఫీలో 400 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా సుతార్ చరిత్రలో నిలిచాడు215 బంతుల్లో 125 పరుగులు..400 పరుగుల భారీ ఇన్నింగ్స్ తర్వాత కూడా సుతార్ జోరు తగ్గలేదు. నడియాడ్‌లో మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో 215 బంతులు ఎదుర్కొని 12 ఫోర్ల సాయంతో 125 పరుగులు చేశాడు. ఇది అతని వరుసగా రెండో శతకం కావడం విశేషం.విల్ పోస్స్‌ఫోర్డ్‌ను వెనక్కి నెట్టిన సుతార్..తొలి నాలుగు ఫస్ట్ క్లాస్ ఇన్నింగ్స్‌ల్లో సుతార్ ఏకంగా 659 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ విల్ పోస్స్‌ఫోర్డ్ పేరిట ఉన్న శతాబ్దం నాటి రికార్డును అధిగమించాడు. పోస్స్‌ఫోర్డ్ తన తొలి నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 616 పరుగులు చేశాడు.రంజీలో అత్యధిక స్కోరు ఇంకా భౌసాహెబ్ నింబాల్కర్ పేరిటే..

రంజీ ట్రోఫీలో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు మహారాష్ట్రకు చెందిన భౌసాహెబ్ నింబాల్కర్ (పేరిట ఉంది. 1948-49 సీజన్‌లో కాఠియావార్‌పై ఆయన అజేయంగా 443 పరుగులు చేశాడు. సుతార్ 400 పరుగులతో ఈ జాబితాలో ప్రత్యేక స్థానం సంపాదించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 400 పరుగులు చేసిన పదో బ్యాటర్‌గా కూడా నిలిచాడు.

అవకాశం దక్కగానే రికార్డుల మోత..


చిన్మయ్ సుతార్ ముంబై క్రికెట్ సర్క్యూట్‌లో ఎదిగిన బ్యాటర్. అయితే ఎర్ర బంతి క్రికెట్‌లో ముంబై తరఫున రెగ్యులర్ అవకాశాలు రాకపోవడంతో 2026-27 సీజన్‌కు ముందు మిజోరం జట్టులో చేరాడు. ఫస్ట్ క్లాస్ అరంగేట్రంలో మణిపూర్‌పై 35, 99 పరుగులు చేశాడు. 99 వద్ద రనౌట్ కావడంతో సెంచరీ మిస్ అయింది. ఆ తర్వాత నాగాలాండ్‌పై 400, ఇప్పుడు మేఘాలయపై 125 పరుగులతో తన రాకను ఘనంగా

కిలో వెండి ధర 10 గ్రాముల బంగారంతో సమానమవుతుందా?



బంగారం, వెండి మార్కెట్లు కొంతకాలంగా నిరంతర అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. ఇటీవలి వరకు, వెండి ధరలు వేగంగా పెరుగుతూ పోయాయి. దీంతో పెట్టుబడిదారులు మంచి రాబడులను ఆశించారు. అయితే మార్కెట్ పరిస్థితులు మారిపోయాయి. ఇప్పుడు ధరలు క్రమంగా పడిపోతున్నాయి. ఒక కిలోగ్రాము వెండి ధరకూ, 10 గ్రాముల బంగారం ధరకూ మధ్య వ్యత్యాసం వేగంగా తగ్గిపోతున్న పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్తులో ఒక కిలోగ్రాము వెండి ధర 10 గ్రాముల బంగారం ధర స్థాయికి చేరుకోగలదా?బంగారం, వెండి ధరల మధ్య తేడా ఏమిటి?శుక్రవారం నాడు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (వీజశ)లో వెండి ఫ్యూచర్స్ కిలోకు రూ.10,500 మేర తగ్గి రూ.178,900కి చేరాయి. 10 గ్రాముల బంగారం ఫ్యూచర్స్ రూ.4,347 మేర తగ్గి రూ.138,419కి చేరాయి. దీనివల్ల సుమారు రూ.40,500 ధరల వ్యత్యాసం ఏర్పడింది. బంగారం ప్రస్తుత ధరకు చేరుకోవాలంటే వెండి ధర సుమారుగా 22.6% తగ్గాల్సి ఉంటుంది. అయితే, బంగారం ధర స్థిరంగా ఉంటేనే ఇది సాధ్యమవుతుంది.బంగారు రుణం వర్సెస్ వ్యక్తిగత రుణం.. ఈ రెండింటిలో ఏది మీకు బెస్ట్‌ండి దాని రికార్డు స్థాయి నుండి ఎంత పడిపోయింది?జనవరి 2026లో వీజశలో వెండి ధర కిలోకు రూ.420,048 వద్ద రికార్డు స్థాయికి చేరుకుంది. అయితే, శుక్రవారం నాటి ధర ప్రకారం, ఇది తన గరిష్ట స్థాయి నుండి సుమారు 57% పడిపోయింది. అదే సమయంలో, జనవరిలో 10 గ్రాములకు రూ.180,779 రికార్డు ధరకు చేరుకున్న బంగారం ధర కూడా సుమారు 23% పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధరలు కూడా తీవ్రంగా పడిపోయాయి. శుక్రవారం స్పాట్ వెండి దాదాపు 6% తగ్గి ఔన్సుకు వి49కి చేరగా, బంగారం ఔన్సుకు సుమారు వి3,875 వద్ద ట్రేడవుతోంది.వెండి ధరలు ఎందుకు పడిపోయాయి?వెండి ధరల తగ్గుదలకు అనేక కారణాలు చెబుతున్నారు. అమెరికా స్టాక్ మార్కెట్‌లో టెక్ స్టాక్‌ల అమ్మకాలు, అధిక ముడి చమురు ధరలు, అమెరికాలో వడ్డీ రేట్లు పెరుగుతాయనే భయాలు బంగారం, వెండిపై ఒత్తిడిని పెంచాయి. వెండికి ఉన్న డిమాండ్‌లో అధిక భాగం పారిశ్రామిక అవసరాల నుండే వస్తుంది కాబట్టి, అది ఎక్కువగా నష్టపోయింది. అందువల్ల ఆర్థిక వృద్ధి మందగిస్తుందనే భయాలు పెరిగినప్పుడు దాని ధర ఎక్కువగా ప్రభావితమవుతుంది.

ఒక్క సిక్స్ కూడా కొట్టకుండా 167 పరుగులు.



న్యూజిలాండ్‌లో అదరగొట్టిన నమన ధీర్.

న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ 3-2తో గెలుచుకుంది. ఈ సిరీస్‌లో టీమిండియా పలువురు కీలక ఆటగాళ్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా, యంగ్ ప్లేయర్ నమన ధీర్ మాత్రం తన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా చివరి ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంలో తనకు తిరుగులేదని నిరూపించాడు. ఈ ప్రదర్శనకు గుర్తింపుగా అతడికి టీమిండియా స్పెషల్ మెడల్ అందించింది. బీసీసీఐ విడుదల చేసిన డ్రెస్సింగ్ రూమ్ వీడియోలో ఈ అవార్డు అందుకున్న సందర్భం కనిపించింది.న్యూజిలాండ్ పర్యటనలో నమన ధీర్‌కు ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ గుర్తింపు లభించింది. టీమిండియా స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లీ రాక్స్ అతడికి పతకాన్ని అందించారు. మెడల్ అందుకున్న తర్వాత సహచర ఆటగాళ్లు నమనను సరదాగా ఆటపట్టించారు. అతడు రెండు నిమిషాలు మాట్లాడాలని కోరుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా నమన తన సహచరులకు కృతజ్ఞతలు తెలిపాడు. విదేశీ గడ్డపై తొలిసారి పర్యటించి, జట్టు సిరీస్ గెలవడంలో భాగం కావడం, దానికి తోడు ఈ గుర్తింపు రావడం సంతోషంగా ఉందని చెప్పాడు.ఈ సిరీస్‌లో నమన ధీర్ గణాంకాలు ప్రత్యేకంగా నిలిచాయి. ఐదు మ్యాచ్‌ల్లో ఐదు ఇన్నింగ్స్ ఆడి 138 పరుగులు చేశాడు. అతడి బ్యాటింగ్ సగటు 46 కాగా, స్ట్రైక్‌రేట్ ఏకంగా 200గా ఉంది. భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అభిషేక్ శర్మ 197 పరుగులతో మొదటి స్థానంలో నిలవగా, నమన రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. శ్రేయస్ అయ్యర్, తిలక్ వర్మ వంటి కీలక బ్యాటర్లు కొన్ని ఇన్నింగ్స్‌ల్లో మాత్రమే మెరిసిన సమయంలో నమన నిలకడగా పరుగులు సాధించడం విశేషం.నమన ధీర్ ప్రధానంగా మిడిల్ ఆర్డర్ బ్యాటర్. అవసరాన్ని బట్టి స్పిన్ బౌలింగ్ కూడా చేయగలడు. న్యూజిలాండ్ సిరీస్‌లో అతడు ఆరో, ఏడో, ఎనిమిదో స్థానాల్లో బ్యాటింగ్‌కు దిగాడు. సాధారణంగా లోయర్ ఆర్డర్‌లో ఆడేవారికి ఎక్కువ బంతులు ఎదుర్కొనే అవకాశం ఉండదు. అయినా వచ్చిన అవకాశాలను చక్కగా ఉపయోగించుకుని భారీ స్ట్రైక్‌రేట్‌తో పరుగులు చేశాడు. ఈ సిరీస్‌లో అతడు మొత్తం రెండు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. అంటే బంతితో పెద్దగా అవకాశం రాకపోయినా, బ్యాట్‌తో జట్టుకు ఉపయోగపడ్డాడు.నమన ధీర్ బ్యాటింగ్‌తో పాటు స్పిన్ బౌలింగ్ చేయగలగడం అతడికి అదనపు బలం. అందుకే అతడిని రవీంద్ర జడేజాకు ప్రత్యామ్నాయంగా చూడవచ్చా అనే చర్చ మొదలైంది. అయితే జడేజా స్థాయిలో ఆల్‌రౌండర్‌గా ఎదగాలంటే బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ స్థిరంగా రాణించాలి. న్యూజిలాండ్ పర్యటనలో నమన


ధంతేరస్ రోజున బంగారం, వెండి కొంటున్నారా.. ఈ టైమ్ మిస్ కావొద్దు.



ప్రతి సంవత్సరం దీపావళికి ముందు వచ్చే ధంతేరస్ రోజున బంగారం కొంటే మంచిదని చాలామంది నమ్ముతారు. ఈ ఏడాది నవంబర్ 8వ తేదీన దీపావళి వస్తుండగా.. నవంబర్ 6న శుక్రవారం ధంతేరస్ వస్తుంది. లక్ష్మీదేవి, కుబేరుడికి ఈ పండుగను అంకితం చేశారు. దీంతో నవంబర్ 6న బంగారం కొంటే శుభం జరుగుతుందని, సంపద, ఆరోగ్యం, శ్రేయస్సు కలుగుతుందని బాగా నమ్ముతారు. ముఖ్యంగా స్త్రీలు ఈ రోజున బంగారం కొనుగోలు చేయడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటారు. ధంతేరస్ రోజున బంగారం కొనుగోలు చేయడానికి మంచి ముహూర్తం ఏంటనేది ముందే తెలుసుకుంటారు. ఆ సమయానికి వెళ్లి బంగారం, సిల్వర్ లాంటివి కొనుగోలు చేసే సాంప్రదాయం దేశంలో కొనసాగుతోంది. ఈ క్రమంలో ధంతేరస్ రోజున బంగారం కొనుగోలు చేయడానికి మంచి సమయం ఏంటనేది తెలుసుకుందాం. హైదరాబాద్‌లో మంచి సమయం ఇదే..ధంతేరస్ రోజున బంగారం, వెండి కొంటే శ్రేయస్సు, సమృద్ధి, అదృష్టం కలుగుతుందనే నమ్మకం చాలామందిలో ఉంటుంది. ఈ రోజున బంగారు ఆభరణాలు, నాణెలు లేదా వెండి పాత్రలు, ఇతర విలువైన లోహాలను కొనుగోలు చేసే సాంప్రదాయం ఇప్పటికీ ఉంది. కొనుగోలు చేసిన వస్తువులను పూజ గదిలో పెట్టి పూజలు నిర్వహిస్తారు. ఈ రోజున బంగారం, వెండి కొనుగోలు చేసేందుకు మంచి సమయం, ముహూర్తం ఏంటనేది ముందే పండితుల ద్వారా తెలుసుకుని తమ కొనుగోళ్లను ప్లాన్ చేసుకుంటారు. అయితే మంచి సమయాలు అనేవి ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. హైదరాబాద్ విషయానికొస్తే.. నవంబర్ 6న ఉదయం 10.30 గంటల తర్వాత ఎప్పుడైనా బంగారం కొనుగోలు చేసేందుకు మంచి సమయమని పండితులు చెబుతున్నాయి. అయితే సాయంత్రం 6.15 గంటల నుంచి 8.13 గంటల వరకు మధ్య కొనుగోలు చేస్తే మరింత మంచిదని అంటున్నారు. సాయంత్రం షాపుల్లో ఎక్కువ జనం రద్దీ ఉంటుంది గనుక ఉదయం 10.30 గంటల తర్వాత ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చని సూచిస్తున్నారు.ఈ వస్తువులను కూడా కొనుగోలు చేసే సాంప్రదాయం ఇక ధంతేరస్ రోజున బంగారం, వెండితో పాటు ఇత్తడి, రాగి, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కొత్తగా కొన్న

కెప్టెన్‌గా తిలక్ వర్మ.. రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌కు టీమిండియా ఏ టీమ్ ఇదే.. ఆ డేంజర్ ప్లేయర్లకు ఛాన్స్..


ఖతార్ వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మక ఏసీసీ మెన్స్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2026 టోర్నీ కోసం బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన బలమైన ఇండియా-ఎ జట్టును ప్రకటించింది. నవంబర్ 19 నుంచి 29 వరకు దోహాలో ఈ టోర్నమెంట్ జరగనుంది. యువ సంచలనం తిలక్ వర్మను కెప్టెన్‌గా ఎంపిక చేయగా, అనుభవజ్ఞుడైన బ్యాటర్ రజత్ పాటిదార్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఇండియా-ఎ బ్యాటింగ్ లైనప్‌ను బీసీసీఐ అత్యంత పటిష్టంగా తీర్చిదిద్దింది. విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మతో పాటు దేశవాళీ క్రికెట్‌లో తన దూకుడైన ఆటతీరుతో సంచలనం సృష్టిస్తున్న 15 ఏళ్ల చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీకి జట్టులో చోటు దక్కింది. మిడిలార్డర్‌లో కెప్టెన్ తిలక్ వర్మ, రజత్ పాటిదార్ బాధ్యత తీసుకోనుండగా మ్యాచ్ ఫినిషర్‌గా రింకూ సింగ్ కీలకం కానున్నాడు. వికెట్ కీపర్లుగా ప్రభ్‌సిమ్రన్ సింగ్, కుమార్ కుశాగ్రా ఎంపికయ్యారు.ఆల్‌రౌండర్స్, బౌలర్స్ వీరే..ఆల్‌రౌండర్ల విభాగంలో సూర్యాంశ్ షెడ్గే, షాబాజ్ అహ్మద్, విప్రాజ్ నిగమ్, హర్ష్ దూబే, తనుష్ కోటియన్ ఉండటంతో జట్టుకు బౌలింగ్, బ్యాటింగ్ ఆప్షన్లు పుష్కలంగా ఉన్నాయి. పేస్ బౌలింగ్ విభాగాన్ని హర్షిత్ రాణా, ప్రిన్స్ యాదవ్, అర్షద్ ఖాన్



నడిపించనున్నారు. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకున్న భారత సీనియర్ జట్టులో భాగమైన పలువురు ఆటగాళ్లు ఈ ఇండియా-ఎ స్క్వాడ్‌లో ఉండటం విశేషం.గ్రూప్-బిలో భారత్.. నవంబర్ 22న పాకిస్థాన్‌తో హైవోల్టేజ్ పోరుఈ టోర్నమెంట్‌లో ఇండియా-ఎ జట్టు గ్రూప్-బిలో చోటు దక్కించుకుంది. భారత్‌తో పాటు దాయాది పాకిస్థాన్-ఎ, నేపాల్, యూఏఈ జట్లు ఈ గ్రూప్‌లో ఉన్నాయి. గ్రూప్-ఎలో బంగ్లాదేశ్-ఎ, శ్రీలంక-ఎ, ఆఫ్ఘనిస్థాన్-ఎ, హాంకాంగ్ జట్లు తలపడ నున్నాయి. దోహాలోని వెస్ట్ ఎండ్ పార్క్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా నవంబర్ 20న నేపాల్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో భారత్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. అనంతరం నవంబర్ 22న దాయాది పాకిస్థాన్-ఎతో హైవోల్టేజ్ పోరు జరగనుంది. నవంబర్ 24న యూఏఈతో చివరి గ్రూప్ మ్యాచ్ ఆడనుంది. రెండు గ్రూపుల నుంచి టాప్-2లో నిలిచిన జట్లు నవంబర్ 26, 27 తేదీల్లో జరిగే సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. నవంబర్ 29న గ్రాండ్ ఫైనల్ జరుగుతుంది.

రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌నకు భారత జట్టుతిలక్ వర్మ (కెప్టెన్), రజత్ పాటిదార్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్),

ఎస్బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి షాకింగ్ న్యూస్..



ఎస్బీఐ క్రెడిట్ కార్డు వాడేవారికి షాకింగ్ న్యూస్. క్రెడిట్ కార్డు ట్రాన్సాక్షన్లకు సంబంధించి డిసెంబర్ 1 నుంచి కొత్త నిబంధనలు తీసుకురానుంది. కొన్ని ట్రాన్సాక్షన్లకు అదనపు ఛార్జీలు విధించనుంది. పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు, ట్రావెల్ ఛార్జీలు, యుటిలిటీ బిల్లుల లావాదేవీలపై 1 శాతం అదనపు ఛార్జీలు విధించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సేవా రుసుంల్లో కీలక మార్పులు చేసింది. రూ.30 వేలు దాటి ట్రాన్సాక్షన్లు చేస్తే ఈ ఛార్జీలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఎస్బీఐ క్రెడిట్ కార్డులు వాడేవారు ముందుగానే ఈ చార్జీల గురించి అవగాహన కలిగి ఉండాలి. అప్పుడే ట్రాన్సాక్షన్లు చేసేటప్పుడు జాగ్రత్త పడవచ్చు. ఏయే కార్డులపై ఇవి ప్రభావితం చూపనున్నాయి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.అదనపు చార్జీల బాదుడుచాలామంది పెట్రోల్ బంకుల్లో క్రెడిట్ కార్డు ద్వారా ట్రాన్సాక్షన్లు చేస్తూ ఉంటారు. ఇక ట్రాన్స్‌పోర్ట్ లాంటి యుటిలిటీ బిల్లుల చెల్లింపు కోసం కూడా క్రెడిట్ కార్డు ఉపయోగిస్తుంటారు. ఇక నుంచి వీటికి రూ.30 వేలు దాటి చేస్తే అదనంగా 1 శాతం ఛార్జీలు పడతాయి. పెట్రోల్, డీజిల్ కోసం ఎక్కువ ఖర్చు పెట్టేవారిపై దీని ప్రభావం పడనుంది. అక్టోబర్ 27వ తేదీన చార్జీలకు సంబంధించి ఎస్బీఐ నోటీస్ జారీ చేయగా.. డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. ఒక బిల్లింగ్ సైకిల్‌లో ఫ్యూయల్ ట్రాన్సాక్షన్ రూ.50 వేలు దాటితే 1 శాతం అదనపు ఛార్జీలు పడతాయి. అంటే రూ.55 వేలు దాటితే రూ.550 ఛార్జీ పడనుండగా.. రూ.75 వేలు దాటితే రూ.750 పడుతుందని చెప్పవచ్చు. ఎంసీసీ 5172, 5541,5542,5983 కింద గుర్తించిన పెట్రోల్, డీజిల్ కొనుగోళ్ల ట్రాన్సాక్షన్లు ఒక బిల్లింగ్ సైకిల్‌లో రూ.50 వేలు దాటితే మొత్తం ఫ్యూయల్ ఖర్చుపై 1 శాతం ట్యాక్స్ పడుతుందని ఎస్బీఐ తెలిపింది.ఇక ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలకు రూ.30 వేలు దాటితే 1 శాతం రుసుంలు విధిస్తారు. రూ.30 వేలు దాటిన ప్రతీ ట్రాన్సాక్షన్‌కు ఇవి వర్తిస్తాయి. అంటే రూ.35 వేల ట్రాన్సాక్షన్ చేస్తే రూ.350 అదనంగా ఛార్జీలు పడతాయి. ముఖ్యంగా ఇంధన కొనుగోళ్లు, రవాణా ఛార్జీల కోసం క్రెడిట్ కార్డు వాడేవారిపై ఇవి ప్రభావితం చూపనున్నాయి. దీంతో క్రెడిట్ కార్డు ఉపపయోగించేవారు వీటి గురించి ముందుగానే అవగాహన కలిగి ఉండటం మంచిదని చెప్పవచ్చు. ఇవి తెలుసుకోకుండా లావాదేవీలు చేస్తే అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది

ఇది తలైవా ప్రభంజనం.. బాక్సాఫీస్ వద్ద జైలర్ 2 సెన్సేషన్..



సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ జైలర్ 2. డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దుమ్మురేపుతుంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ ఇప్పుడు థియేటర్లలో వసూళ్ల సునామీ సృష్టిస్తుంది. తాజాగా ఈ సినిమా సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుందామా.బాక్సాఫీస్ వద్ద సూపర్‌స్టార్ రజనీకాంత్ సరికొత్త చరిత్ర సృష్టించారు. డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా రికార్డు కలెక్షన్లతో దూసుకుపోతుంది. ఇప్పటికే వసూళ్ల సునామీ సృష్టించిన ఈ మూవీ ఇప్పుడు మరోసారి సంచలనంగా మారింది. తాజాగా ఈ మూవీ అధికారికంగా రూ. 800 కోట్ల మైలురాయిని అధిగమించింది. తమిళ సినీ పరిశ్రమ చరిత్రలోనే రూ. 800 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టిన మొట్టమొదటి చిత్రంగా నిలిచి ఆల్‌టైమ్ ఇండస్ట్రీ హిట్‌గా మారింది. 75 ఏళ్ల వయసులోనూ రజనీకాంత్ తన బాక్సాఫీస్ స్టామినాను చాటుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచారు.

ఈ చిత్రం మూడో వీకెండ్‌లోనూ తన ప్రభంజనాన్ని కొనసాగించింది. 18వ రోజు ఆదివారం నాటికి ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా కలెక్షన్లు రూ. 807.25 కోట్లకు చేరాయి. దేశీయంగా భారత మార్కెట్‌లో నెట్ వసూళ్లు రూ. 456.30 కోట్లకు చేరుకోగా, గ్రాస్ వసూళ్లు రూ. 533.75 కోట్ల మార్కును తాకాయి. ఆదివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా రూ. 11.20 కోట్ల నికర వసూళ్లను సాధించడం విశేషం. తమిళ వెర్షన్‌తో పాటు హింది, తెలుగు వర్షన్లలోనూ ఈ సినిమా మంచి కలెక్షన్లు రాబట్టింది.ఇండియా బాక్సాఫీస్ చరిత్రలోనే అత్యధిక గ్రాస్ రాబట్టిన చిత్రాల జాబితాలో 'జైలర్ 2' 16వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ క్రమంలో భారతీయ సినిమా బ్లాక్‌బస్టర్లుగా నిలిచిన '2.0' (రూ. 519.65 కోట్లు), 'బాహుబలి: ది బిగినింగ్' (రూ. 515.77 కోట్లు), 'సలార్: పార్ట్ 1' (రూ. 512 కోట్లు), 'దంగల్' (రూ. 511.58 కోట్లు) వంటి భారీ చిత్రాల ఆల్-టైమ్ దేశీయ రికార్డులను తిరగరాసింది.ఎస్.జే. సూర్య, విద్యా బాలన్, మిథున్ చక్రవర్తి, రమ్యకృష్ణ, యోగి బాబు వంటి నటీనటులు ఈ చిత్రంలో కీలకపాత్రలో నటిచారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో రూపుదిద్దుకున్న ఈ సీక్వెల్ కోలీవుడ్ రేంజ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. నాలుగో వారం పూర్తయిన అనంతరం ఈ చిత్రం డిజిటల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లోకి అడుగుపెట్టనుంది.

రష్మికను ఎప్పుడూ ఇలా చూసి ఉండరు..



నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సినిమా 'మైసా'. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో రష్మిక ఇంతకుముందెన్నడూ కనిపించని రీతిలో సరికొత్త అవతారంలో కనిపించనుంది. గిరిజన గోండు మహిళ పాత్రలో ఆమె పవర్‌ఫుల్ రోల్ పోషించింది. రవీంద్ర పుల్లె తెరకెక్కించిన ఈ చిత్రాన్ని అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే మైసా చిత్రం నుంచి విడుదలైన గ్లింప్స్, టీజర్, పోస్టర్లకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచుతూ మేకర్స్ ఈ రోజు సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేశారు. 'ఓ మైసా రే' అంటూ సాగే ఈ పాట ఇప్పుడు ఆడియెన్స్ కు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. మహిళా శక్తిని, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా ఈ పాట సాగుతూ శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా ఉరుములాంటి బీట్స్‌తో సాగే ఈ పాట ఆద్యంతం అదే టెంపో, ఎనర్జీని కొనసాగిస్తూ ఎలక్ట్రిఫైయింగ్ మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తోంది. ఇక ఈ సాంగ్ లో రష్మిక ఉగ్ర అవతారంలో కనిపించింది. సాంగ్ లో ఆమె చూపించిన ఎక్స్ ప్రెషన్స్ నెక్ట్స్ లెవెల్ అని చెప్పవచ్చు. సుద్దాల అశోక్ తేజ రాసిన ఈ పాట లిరిక్స్ కూడా చాలా అర్థవంతంగా ఉన్నాయి. అల్ఫ్ జేక్స్ బిజోయ్ అందించిన ఇంటెన్స్, పవర్‌ఫుల్ మ్యూజిక్ ఈ సాంగ్ ను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లింది. మొత్తానికి ప్రస్తుతం యూట్యూబ్ లో 'ఓ మై సారే' సాంగ్ ఫుల్ ట్రెండింగ్ లో ఉంది.ఇక మైసా సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమాలో రష్మికతో పాటు సముద్ర ఖని, ఈశ్వరి రావు తదితరులు ప్రధాన పాత్రలు పోషించనున్నారు. కొత్త తరహా యాక్షన్ థ్రిల్లర్‌గా 'మైసా' విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతున్న 'మైసా'లో రష్మిక పాత్ర ఎలా ఉండబోతుందనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన కంటెంట్ తో సినిమాపై అంచనాలు అమాంతం మరింత పెరిగాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగుతో పటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది.



కళాకారులను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన, మార్ఫింగ్ చేసిన వీడియోలను రూపొందించడంపై ఇటీవల ఎక్స్ వేదికగా తన ఆందోళనను వ్యక్తం చేసిన మెగాస్టార్ చిరంజీవి.. ఈ అంశంపై మరో కీలక అడుగు వేశారు. ఈ రోజు హైదరాబాద్‌లో గౌరవ కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారిని కలిసి, ఏఐ దుర్వినియోగం, డీప్‌ఫేక్ సమస్యలను వివరించారు. ఈ భేటీలో చిరంజీవి గారితో పాటు రామ్ చరణ్ కూడా పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్‌ఫేక్ టెక్నాలజీలను దుర్వినియోగం చేస్తున్న తీరును స్వయంగా వివరించేందుకు చిరంజీవి ఈ భేటీకి అపాయింట్‌మెంట్ కోరారు. ఈ సాంకేతికతల దుర్వినియోగం కళాకారుల హక్కులు, గౌరవం, క్రియేటివ్ కంటెంట్‌కు ముప్పుగా మారుతోందని ఆయన వివరించారు. ఈ సమస్యను కేవలం సోషల్ మీడియా వేదికకే పరిమితం చేయకుండా, చిత్ర పరిశ్రమ తరఫున ఇటువంటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు మరింత పటిష్టమైన రక్షణ చర్యలు, కఠినమైన శిక్షలు అమలు చేయాలని కోరారు.చిరంజీవి ఆందోళనలను సానుకూలంగా అర్థం చేసుకున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు.. ఈ అంశాన్ని ప్రభుత్వం అత్యవసరంగా పరిశీలిస్తుందని, మరింత పటిష్టమైన రక్షణ చర్యలు, కఠినమైన శిక్షలు అమలు చేసే దిశగా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ విషయంపై లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించాలని సూచించిన ఆయన, ఈ వ్యవహారాన్ని సమన్వయం చేసే బాధ్యతను జి. కిషన్ రెడ్డి గారికి అప్పగించారు. కేంద్ర హోంమంత్రి స్పందనకు కృతజ్ఞతలు తెలిపిన చిరంజీవి.. ఆయన ఇచ్చిన హామీ చిత్ర పరిశ్రమకు ప్రోత్సాహాన్నిచ్చే కీలక అడుగుగా అభివర్ణించారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం లభించి, కళాకారులకు తగిన రక్షణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వాటికి అడ్డుకట్ట వేయండి.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మెగాస్టార్ చిరంజీవి రిక్వెస్ట్

ఏంటీ.. మమితా బైజు అసలు పేరు ఇది కాదా



వెండితెరపై కొందరు నటీమణులు తమ సహజమైన నటన, అద్భుతమైన హావభావాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంటారు. పరిశ్రమలో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకుంటూ బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగిస్తుంటారు. ప్రస్తుతం దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ సెన్సేషన్ మమితా బైజు సరిగ్గా అలాంటి కోవకే చెందుతారు. అయితే ఈ టాలెంటెడ్ బ్యూటీ అసలు పేరు వెనుక ఒక ఆసక్తికరమైన, అనుకోని కథ దాగి ఉంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మమిత తన పేరు మార్పు వెనుక ఉన్న అసలు నిజాన్ని బయటపెట్టి అభిమానులను ఆశ్చర్యపరిచారు. మమితా బైజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె పుట్టినప్పుడు తల్లిదండ్రులు ముద్దుగా పెట్టిన అసలు పేరు 'నమిత'. ఎంతో ఆలోచించి ఈ పేరును ఎంచుకున్నప్పటికీ, ఆ తర్వాత బర్త్ సర్టిఫికెట్ నమోదు చేసే సమయంలో జరిగిన చిన్న ముద్రణా పొరపాటు వల్ల ఆ పేరు కాస్తా 'మమిత'గా మారిపోయింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మమిత తన పేరు మార్పు వెనుక ఉన్న అసలు నిజాన్ని బయటపెట్టి అభిమానులను ఆశ్చర్యపరిచారు. మమితా బైజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆమె పుట్టినప్పుడు తల్లిదండ్రులు ముద్దుగా పెట్టిన అసలు పేరు 'నమిత'. ఎంతో ఆలోచించి ఈ పేరును ఎంచుకున్నప్పటికీ, ఆ తర్వాత బర్త్ సర్టిఫికెట్ నమోదు చేసే సమయంలో జరిగిన చిన్న ముద్రణా పొరపాటు వల్ల ఆ పేరు కాస్తా 'మమిత'గా మారిపోయింది.చిత్రమేమిటంటే, ఈ చిన్న తప్పును ఆమె కుటుంబసభ్యులు నాలుగైదు సంవత్సరాల వరకు గమనించలేకపోయారట. చిన్నారి మమితను పాఠశాలలో చేర్పించేందుకు రికార్డులను పరిశీలించినప్పుడు అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అప్పటికే అధికారిక పత్రాల్లో ఆ పేరే ఖరారు కావడంతో, మార్చడం కుదరక విధిలేక ఆ పేరునే కొనసాగించాల్సి వచ్చింది. అలా అనుకోకుండా జరిగిన ఆ టైపోగ్రాఫికల్ పొరపాటే ఆమెను 'మమిత'గా మార్చేసింది.చిత్రమేమిటంటే, ఈ చిన్న తప్పును ఆమె కుటుంబసభ్యులు నాలుగైదు

హీరోయిన్ కీర్తి సురేశ్‌కు చేదు అనుభవం

టాలీవుడ్, కోలీవుడ్‌లలో తనదైన అభినయంతో, సహజమైన నటనతో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్న హీరోయిన్ కీర్తి సురేశ్. మహానటి సినిమాకుగానూ జాతీయ అవార్డు అందుకున్న ఈ అమ్మడు ఇప్పుడు కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధమే లేకుండా ప్రేక్షకులు మెచ్చే కథలను ఎంపిక చేసుకుంటూ బిజీగా ఉంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేశ్ తన జీవితంలో ఎదురైన ఊహించని సంఘటన గురించి పంచుకుంది. సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే ఈ బ్యూటీకి ఇటీవల విమాన ప్రయాణంలో ఒక చేదు అనుభవం ఎదురైనట్లు చెప్పుకొచ్చింది. సెలబ్రిటీలు ఎక్కడికి వెళ్లినా వారిని గుర్తించి అభిమానం చూపించడం సాధారణమే అయినప్పటికీ, కొంతమంది ప్రవర్తించే తీరు ఒక్కోసారి ఇబ్బందికరంగా మారుతుంటుంది. తాజాగా కీర్తి సురేశ్ విషయంలోనూ అదే జరిగిందని వెల్లడించింది.

వివరాల్లోకి వెళితే.. కీర్తి సురేశ్ తన భర్తతో కలిసి విమాన ప్రయాణంలో ఉన్న సమయంలో తోటి ప్రయాణికులలో ఒక వ్యక్తి మద్యం మత్తులో ఆమె వద్దకు వచ్చాడని తెలిపింది. విమానం గాల్లో ఉండగానే ఆ వ్యక్తి పరిమితులు మీరి ఆమెతో సెల్ఫీ దిగాలని తీవ్రంగా ఇబ్బంది పెట్టాడని వెల్లడించింది. కేవలం ఫొటో కోసమే కాకుండా, ఆయన ప్రవర్తించిన తీరు కాస్త అభ్యంతరకరంగా ఉండటంతో కీర్తి సురేశ్ తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని.. వెంటనే అతడికి దూరంగా జరిగినట్లు వెల్లడించింది.వెంటనే అప్రమత్తమైన తన భర్త ఆంటోని నీరియన్ అయ్యాడని.. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో అక్కడే ఉన్న విమాన సిబ్బందిని పిలిచినట్లు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన క్యాబిన్ క్రూ సిబ్బంది జోక్యం చేసుకుని ఆ వ్యక్తిని అక్కడి నుంచి పంపించివేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేశ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సెలబ్రిటీల వ్యక్తిగత భద్రత

అబ్బబ్బా.. మైండ్ బ్లాక్ చేస్తున్న గ్లామర్ హాట్‌నెస్.



సోషల్ మీడియాలో ప్రతి రోజూ ఎంతోమంది సెలబ్రిటీల ఫోటోలు వైరల్ అవుతుంటాయి. కానీ కొన్ని ఫోటోలు మాత్రం చూడగానే నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకోవడమే కాకుండా, "ఈమె ఎవరా?" అని ఆలోచించేలా చేస్తాయి. ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్న ఈ అందమైన ఫోటో కూడా సరిగ్గా అలాంటిదే. అందాల లెహంగాలో మెరిసిపోతూ అతిలోక సుందరిలా కనిపిస్తున్న ఈ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టగలరా.. ? తన ముఖాన్ని సగం దాచేస్తూ, మెరిసిపోయే వెండి రంగు లేహంగాలో ఎంతో రాయల్ అండ్ గ్లామరస్ లుక్‌లో దర్శనమిస్తోంది ఈ సుందరి. ఆమె శరీరాకృతి, స్టైలిష్ పోజ్ మరియు రాయల్ జ్యువెలరీ నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మరి ఈ అందాల భామ ఎవరో మీరు గుర్తుపట్టారా? భారతదేశంలో విపరీతమైన ప్రజాదరణ పొందిన 'బిగ్ బాస్' హిందీ సీజన్ 8 లో కంటెస్టెంట్‌గా పాల్గొని మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ప్రసిద్ధ హిందీ సాంగ్ 'డీజె వాలే బాబు' ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది. భారత క్రికెట్ జట్టు స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను వివాహం చేసుకుని, ఆ తర్వాత విడాకులు తీసుకుని వార్తల్లో నిలిచిన ప్రముఖ నటి. ఆమె మరెవరో కాదు.. నటాషా స్టాంకోవిచ్.రిలయన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు,

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.